మీ వార్త మాకు పంపండి: 92949 92992

09.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 83

TELANGANA CAPITAL


# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ www.telanganacapitalnews.com

పేజీలు 04





TELANGANA CAPITAL FOCUS

# పట్టుతప్పుతున్న.. పల్లె పాలన

- కుంటుపడుతున్న గ్రామ ప్రగతి
- పంచాయతీలను పట్టించుకోని ప్రత్యేకాధికారులు
- సందట్లో సడే మియా అన్నట్లుగా కార్యదర్శులు తీరు
- అధికారుల పాలనను ఆసరాగా తీసుకుంటున్న భూ కబ్జాదారులు
- క్షేత్రస్థాయిలో కొరవడిన పర్యవేక్షణ

మిగతా 2

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** ప్రత్యేక అధికారుల పాలనలో పల్లె ప్రగతి కుంటుపడుతుందని ప్రజల నుండి వ్యతిరేకత గ్రామాలలో దుమారం రేపుతోంది. రామడుగు మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా మండలంలో ని గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం గత జనవరితో ముగియగా ప్రభుత్వం పంచాయతీల పాలనా బాధ్యతలను అధికారులకు అప్పగించింది. ప్రతీ గ్రామానికి గెజిటెడ్ అధికారుల ను ప్రత్యేక అధికారిగా నియమించింది. అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతుండడం తో కార్యదర్శులు సందట్లో సడే మియా అన్నట్లుగా గ్రామాలలో ఒక్కో పర్మిషన్కు ఒక్కో రేటు అన్నట్లుగా మెనూ తయారు చేసి పర్మిషన్ నిమిత్తం వచ్చిన గ్రామ ప్రజలకు లిస్టు వివరాలు చెబుతున్నారని ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. దీనికి మండల అధికారులు సైతం వంత పాడుతున్నారని మండల ప్రజలు ఆగ్రహిస్తున్నారు.



## వైఎస్ లేని లోటు పూడ్చలేనిది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ: వేములవాడ పట్టణంలో బ్రిడ్జి ఆవరణలో గల అమరవీరుల స్తూపం దగ్గర సోమవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

4



## బండి సంజయ్‌కి ఘన సన్మానం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణ మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విశిష్ట అతిధులుగా విచ్చేసిన కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి, మున్నూరు కాపు ముద్దుబిడ్డ బండి సంజయ్ కుమార్‌ని సిరిసిల్ల మున్నూరు కాపు పట్టణ కన్వీనర్ వొజ్జల అగ్గి రాములు, కార్యవర్గ సభ్యులు సాదరంగా ఆహ్వానించి అనంతరం గజమాలతో సన్మానించినారు.

# పల్లె పాలన.. పట్టుతప్పుతోంది

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** ప్రత్యేక అధికారుల పాలనలో పల్లె ప్రగతి కుంటుపడుతుందని ప్రజల నుండి వ్యతిరేకత గ్రామాలలో దుమారం రేపుతోంది. రామడుగు మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా మండలంలో ని గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం గత జనవరితో ముగియగా ప్రభుత్వం పంచాయతీల పాలనా బాధ్యతలను అధికారులకు అప్పగించింది. ప్రతీ గ్రామానికి గెజిటెడ్ అధికారుల ను ప్రత్యేక అధికారిగా నియమించింది. అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతుండడం తో కార్యదర్శులు సందట్లో సడే మియా అన్నట్లుగా గ్రామాలలో ఒక్కో పర్మిషన్కు ఒక్కో రేటు అన్నట్లుగా మెనూ తయారు చేసి పర్మిషన్ నిమిత్తం వచ్చిన గ్రామ ప్రజలకు లిస్టు వివరాలు చెబుతున్నారని ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. దీనికి మండల అధికారులు సైతం వంత పాడుతున్నారని మండల ప్రజలు ఆగ్రహిస్తున్నారు. ఇంతగా గ్రామాలలో అధికార దుర్వినియోగం జరుగుతున్న ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పల్లెల్లో పాలన పట్టుతప్పుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణాల మాదిరిగానే పల్లెల్లోను ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి పట్టణాన్ని తలదన్నేలా గ్రామాలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ తీరును ఇక్కడి కార్యదర్శులు దానిని నీరు గార్చే విధంగా ఆడే ఆట పాడిందే పాట అన్నట్లుగా వివరిస్తున్నారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. కనీసం వారిని ప్రశ్నించేందుకు ప్రజాప్రతినిధులు గ్రామాలలో కరువయ్యారని ఆయా గ్రామాలను పెద్ద ఎత్తున దుమారం రేపుతుంది. గత ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు పర్యవేక్షణ నిర్వహణ లోపంతో అధ్వానంగా మారుతు న్నాయి. మండలంలో ని 23 గ్రామ పంచాయతీల పరిధి లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. పంచాయతీల్లో అధికారుల కొరత లేకుండా ప్రతి గ్రామానికి కార్యదర్శులను



నియమించారు.అయినా పల్లె పాలన గాడిలో పడినట్లు కనిపించడం లేదు. గ్రామ ప్రగతిపై తప్పుడు నివేదికలిస్తూ అధికారులు తప్పించుకుంటు న్నారనే ఆరోపణలున్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిపోయి ఏడు నెలల గడచిపోతున్నా పంచాయ తీల పాలనలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రత్యేకాధికారులు తమ శాఖాపరమైన విధులతో పల్లె పాలనపై దృష్టి సారించడం లేదన్న విమర్శలొస్తున్నాయి.తాగు నీరు, సీసీరోడ్లు, పారిశధ్య నిర్వహణను ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

### కళతప్పిన పల్లెప్రకృతి వనాలు

చాలా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలకు నిర్వహణ లేక కళ తప్పాయి. ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి నా పల్లె ప్రజలకు ఆహ్లాదం అందని ద్రాక్షగానే మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో మొక్కలు లేకుండానే పల్లె ప్రకృతి వనాలు దర్శనమిస్తున్నాయి. ఉన్నతాధికారుల ఒత్తిళ్లతో అడపాదడపా మొక్కలు నాటినా సంరక్షణ చర్యలు చేపట్టక పోవడంతో కనిపించకుండానే పోయాయి. కొన్ని చోట్ల మొక్కలు నాటకుండానే తప్పుడు లెక్కలు నమోదు చేసి బిల్లులు కాజేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.వనాల చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో పశువులు, మేకలు మొక్కలను ధ్వంసం చేస్తున్నాయి. కొన్నిచోట్ల కొద్దిపాటి మొక్కలను మాత్రమే నాటి పల్లె ప్రకృతి వనాల బోర్డులను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న దాఖలాలు కూడా ఉన్నాయి. అలాగే నర్సరీల్లో అవసరమై న మొక్కలు అందుబాటులో ఉండడం లేదు. చాలా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ, పారిశుధ్య నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రత్యేకాధికారులు పంచాయతీ పాలనపై పట్టించుకోక పోవడంతో పల్లె ప్రగతి పనులు నీరుగారి పోతున్నాయి.

### క్రీడా ప్రాంగణాలది అదే పరిస్థితి..

గ్రామాలలో ఉన్నటువంటి యువత నైపుణ్యాన్ని బయటకు తీసేందుకుగాను అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోట్లు వెచ్చించి ప్రతి గ్రామానికి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసింది. కానీ కొన్ని గ్రామాలలో మాత్రం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి వాటికి బోర్డులను తగిలించి ఆ గ్రామ సర్పంచులు బిల్లులు వసూలు చేసుకున్నారని యువకులు అప్పట్లో పెద్ద ఎత్తున దుమారం లేపారు. ఉదాహరణకు గోపాలరావుపేట గ్రామాన్ని తీసుకుంటే స్మశాన వాటిక పక్కనే క్రీడా ప్రాంగణాన్ని ఊరు చివరన ఏర్పాటు చేయడంతో అప్పట్లో యువకులు దానిని ప్రశ్నించిన అధికారులు మాత్రం పెడచెవిన పెట్టలేదు. గ్రామాలలో లక్షలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలను బిల్లుల కోసమే ఏర్పాటు చేశారని అప్పట్లో యువకులు పెద్ద ఎత్తున విమర్శలను జిల్లా స్థాయిలో వినిపించారు. అయినా కూడా అట్టి సమస్య ఇప్పుడు కూడా గ్రామాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం యువకులపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడా ప్రాంగణాలను బిల్లుల కోసమే కాకుండా యువకుల నైపుణ్యాన్ని బయటకు తీసేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి అధికారులకు కట్టుదిడ్డమైన చర్యలు ఏర్పాటు చేయాలని గ్రామాలలో ఉన్న సీనియర్ క్రీడాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### కార్యాలయాలకే పరిమితం అయిన అధికారులు

గ్రామాల్లో జరుగుతున్న పల్లె ప్రగతి పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారు. దీంతో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు పైపులైన్లు, సీసీ రోడ్లు, పారిశుధ్యం అధ్వానంగా మారి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి గెజిటెడ్ అధికారు లను గ్రామాల ప్రత్యేక అధికారులుగా నియమించడంతో వారి శాఖలకు చెందిన పనుల్లోనే తలమునకలవుతున్నారే తప్ప గ్రామాల సమస్యలపై దృష్టి సారించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకున్న కొందరు భూ అక్రమార్కులు అధికారుల చేతులు తడుపుతూ వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా గ్రామాలలో ప్రభుత్వ భూములను టార్గెట్ చేస్తూ రికార్డులను ఆయా కార్యాలయాలలో మాయం చేసి భూములను రాత్రికి రాత్రే చదును చేసి ఎవరేం చేస్తారో అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు రామడుగు మండలంలో చోటుచేసుకుంది. ఇట్టి అధికారుల పాలనపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అధికారుల పాలన సక్రమంగా కొనసాగేలా, ప్రభుత్వ భూములను కాపాడేలా ఎప్పటికప్పుడు అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రజాధనం, ప్రభుత్వ భూములను కాపాడాలని రామడుగు మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.





## నూతన వ్యాయమశాల ప్రారంభం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ప్రతీ ఒక్క పోలీస్ అధికారి శారీరక వ్యాయామంపై దృష్టి సారించాలని, శారీరకంగా దృడంగా ఉన్నపుడే విధులు సక్రమంగా నిర్వహించగలరని అందులో భాగంగానే జిల్లా పోలీస్ అధికారులకు అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన వ్యాయమశాల నపోలీస్ అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే సిబ్బందికి ,విధులతో పాటుగా ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఆకాంక్షించారు. జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారుల సంక్షేమనికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటానికి ఈ జిమ్ అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, సి.ఐ కృష్ణ, మోగిలి, ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రోత్ మేళా కార్యక్రమం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో గల మూడు అంగన్ వాడీ కేంద్రాలకు చెందిన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు గల పిల్లలకు గ్రోత్ మేళా కార్యక్రమం సోమవారం బెజ్జంకి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల ఎదుగుదల, వారి బరువులు, ఎత్తులను పరిశీలించినారు. అనంతరం హెల్త్ సూపర్ వైజర్ సులోచన మాట్లాడుతూ పౌష్టికాహార లోపం వల్ల పిల్లల ఎదుగుదలలో, బరువులలో తేడాలు ఉన్నాయని, మంచి పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించాలని తల్లులను కోరడం జరిగింది. కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్, అంగన్‌వాడీ టీచర్లు జయలక్ష్మి, భూదేవి, కనకలక్ష్మి, ఆశావర్కర్లు, భాగ్యలక్ష్మి, రజిత, వెంకటలక్ష్మి, రేణుక, రజని, సౌమ్య, ఆయాలు, పిల్లల తల్లులు పలువురు పాల్గొన్నారు.





## గ్రూప్ -1 మెయిన్స్‌కి 24 మంది ఎంపిక

### బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నడుస్తున్న బిసి స్టడీ సర్కిల్ ద్వారా రాజన్న సిరిసిల్లలో ఉచిత శిక్షణ తీసుకున్న అభ్యర్థులు గ్రూపు-1మెయిన్స్ కి 24 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఒక ప్రకటన లో తెలిపారు.అర్హత సాధించిన విద్యార్థులను స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి,స్టేట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మెయిన్స్ పరీక్షలు ప్రణాళికాబద్ధంగా రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి/ఇల్లంతకుంట:** తంగళ్ల పల్లి మండల కేంద్రంలో మాజీ సిఎం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి 75 జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్(టోనీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వైస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆనాడు రైతుల కష్టాలను గుర్తించి తొలి సంతకం ఉచిత విద్యుత్ పైన గౌరవ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంతకం చేశారని, రైతులు తాము పండించిన పంటలను అమ్ముకోవడానికి దళారుల చేతిలో నష్టపోతున్నారని, రైతులకు మేలు జరగాలని పండించిన పంటకు మద్దతు ధరతో పాటు గ్రామాలలోనే ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ, అప్పటి సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందన్నారు.

**ఇల్లంతకుంటలో..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఇల్లంతకుంట మండల బస్టాండ్ ఆవరణలో చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి అన్ని విభాగాల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్సీ సెల్, బిసి సెల్ మైనార్టీ సెల్, ఫిషరీస్, మహిళా విభాగం మహిళా కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు మాజీ ప్రజాప్రతినిధులు వారి సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది.



## ఎస్సై శ్రీనివాస్‌కి నివాళులర్పించిన విద్యార్థి, ప్రజా సంఘాలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఏడు రోజు క్రితం ఉన్నత అధికారుల, కానిస్టేబుళ్ల వేధింపుల బరించలేక భద్రాద్రి కొత్తగూడెం అశ్వరావ్ పేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ పురు గుల మందు తాగి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెంద దం జరిగిందని అతని ఆత్మకు శాంతి చేకూరాలని విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, బహుజన సేన అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతు కుల అహం కార ధోరణితో అగ్రకుల అధికారులు సిఐ జితేందర్ రెడ్డి, కాని స్టేబుల్లు ఎస్సై శ్రీనివాస్‌ను డ్యూటీ చేయకుండా అడ్డుపడుతు కులం పేరుతో తిడుతూ మానసికంగా వేధించడం వల్లనే ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి నిందితులను ఉద్యోగాలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్,వేణు, శ్రీకాంత్, నాగరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గురువులు సమాజ నిర్మాతలు

**నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు**





**తెలంగాణక్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెంకంపేటలో నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు మరియు స్వాగత సత్కార కార్యక్రమం లో గౌరవ నాఫ్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు,మున్సిపల్ చైర్మన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్ సభ్యులు కల్లూరి రాజు, గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గురువు దైవంతో సమానమని మంచి సమాజ నిర్మాణం వారి చేతుల్లోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఏ ఉద్యోగి కైనా తన ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణం ఉపాధ్యాయులు ఎక్కడికి బదిలీ అయిన అక్కడ బాధ్యతలు చేపట్టిన నుండే విద్యార్థులకు అమూల్యమైన విద్యాబోధన అందిస్తూ వారి విధుల్లో లీనమైపోతుంటారు. ఉపాధ్యాయులు బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్తే ఆ ప్రాంతం వారికి కొత్తదవుతుంది కావచ్చు కానీ వారి ప్రపంచమైన విద్యార్థులు, విద్యా బోధన పాఠశాల అనేది మారదు అవే వారి ఆనంద ప్రపంచం అని అన్నారు. ఈ వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమూల్యమైన సేవలు అందించి గత సంవత్సరం 10 వ తరగతి ఫలితాల్లో 10 జిపిఏ మార్కులు సాధించేలా విశేష కృషి చేసి ఈరోజు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్లినా మెరుగైన స్థాయిలో వారి విద్యా బోధన అందించి ఆ పాఠశాలలను ఆదర్శవంత మైన పాఠశాలలుగా తీర్చిదిద్దుతూ విద్యార్థులను జ్ఞాన దీపికలుగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం బదిలీపై ఇతర పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ వారిని ఘనంగా సన్మానిస్తూ అదే క్రమంలో బదిలీల్లో భాగంగా ఈ పాఠశాలకు బదిలీపై వచ్చిన నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ కరీంనగర్ బ్యాంక్ డైరెక్టర్ వీరబత్తిని కమలాకర్, ఎంఈఓ రఘుపతి, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- **తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన కురుమ సంఘం నాయకులు..**
- **దశాబ్దాల కాలంగా కబ్జాలో ఉంటున్నామని ఆవేదన**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, చిగురుమామిడి:** తమకు కేటాయించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు రామంచ గ్రామ కురుమ సంఘం నాయకులు ములుపాల తిరుపతి, వరగాల ఐలయ్య, ములుపాల కొమురయ్య తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో కురుమ సంఘం నాయకులు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రామంచ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 455/బి/93లో గల దాదాపు 10ఎకరాల భూమిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తమ కురుమ కుల సంఘానికి కేటాయించిందని పేర్కొన్నారు. దాదాపు 5వందల మంది కుర్మ కులస్తులు గొర్రెలు, మేకలపై ఆధారపడి జీవిస్తున్న తమకు గత కాంగ్రెస్ ప్రభుత్వం మూగజీవాల పశుగ్రాసం కోసం కేటాయించిందన్నారు. ఆస్థలంలోనే తమ తాతలు ముత్తాతల సమాధుల సైతం ఉన్నాయని వాటిని ధ్వంసం చేసి తమను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామంచ గ్రామానికి చెందిన దర్శనం రాందాసు, రాజమౌళి, పెద్ది నరసయ్యలు అకారణంగా ఆ భూమిలోకి ప్రవేశించి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని కురుమ సంఘం సభ్యులు తెలిపారు. వారిని అడ్డుకొని తహసీల్దార్ కు ఫిర్యాదు చేశామని, వెంటనే విచారణ చేసి వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కురుమ సంఘం సభ్యులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం అధ్యక్షుడు ములుపాల తిరుపతి, కార్యదర్శి పెద్ది సంపత్, ములపాల కొమురయ్య, వరగాల ఐలయ్య, ములుపాల కొమురయ్య, ములుపాల నరసయ్య, చిగుర్ల రవి, ములుపాల రోహిత్,తదితరులు ఉన్నారు.

## పాల డెయిరీలపై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** మండలంలోని వివిధ గ్రామాల లోని పాడి రైతులు పాలకేంద్రం డెయిరీల దోపిడీతో అధిక మొత్తంలో నష్టపోతున్నారని పాల డెయిరీలపై చర్యలు తీసుకోవాలని మండల సిపిఐ నాయకులు డిమాండ్ మండల కేంద్రంలోని పాల కేంద్రం వద్ద సోమవారం సిపిఐ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల డెయిరీలు నాణ్యత పేరుతో రైతులను అరిగోస పెడుతున్నారని పాలకేంద్ర నిర్వాహకులు తక్కువ రేటుకు రైతు వద్ద పాలను కొనుగోలు చేసి అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. పాల డెయిరీ సంస్థలు 80 రూపాయలకు లీటరు పాలు, పెరుగు పాల ఉత్పత్తులు అన్ని అధిక ధరలకు వినియోగదారులకు అమ్ముతున్నారు. డెయిరీ సంస్థలు వందల కోట్ల వ్యాపారం చేసుకుంటూ పాడి రైతులకు మాత్రం అన్యాయం చేస్తున్నారు. పాడి రైతులకు లీటర్ పాలకు 75 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో గుండ్లపల్లి లో ఉగ్ర బల్క్ కూలింగ్ యూనిట్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చుక్కల శ్రీశైలం, నాయకులు గర్షకుర్తి శ్రీనివాస్, మొలుగూరి ఆంజనేయులు, బోయిని మల్లయ్య, కూనమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## బండి సంజయ్‌కి ఘన సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** పట్టణ మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విశిష్ట అతిథులుగా విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి, మున్నూరు కాపు ముద్దుబిడ్డ బండి సంజయ్ కుమార్‌ని సిరిసిల్ల మున్నూరు కాపు పట్టణ కన్వీనర్ వొజ్జల అగ్గి రాములు, కార్యవర్గ సభ్యులు సాదరంగా ఆహ్వానించి అనంతరం గజమాలతో సన్మానించినారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కళ్యాణ మండపం నిర్మాణం కుల బాంధవులందరికీ ఉపయోగపడుతుందని కళ్యాణ మండపం అభివృద్ధిలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మున్నూరు కాపు కుల పెద్దల కోరిక మేరకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరిస్తానని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఇద్దరు కార్యదర్శుల సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టర్
- మరికొందరు సస్పెండ్ అయ్యే అవకాశం..?

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు రామడుగు మండలంలో ఇద్దరు కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి ఉత్తర్వులను జారీ చేశారు. రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామ కార్యదర్శి అయిన మహమ్మద్ పాషా, అలాగే దేశరాజు పల్లి గ్రామ కార్యదర్శి అయిన సంతోష్ లు గత కొద్ది రోజుల నుండి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా విధులు నిర్వహిస్తున్నందున సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే పలువురు కార్యదర్శులపై జిల్లా యంత్రాంగం నిఘా ఉంచి అట్టి వారిపై త్వరలో చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. మండలంలో ఇద్దరు కార్యదర్శులు సస్పెండ్ కావడంతో పలు గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులు గ్రామంలోని పలు ఫైళ్లను సైతం సర్దుబాటు చర్యలు చేస్తున్నట్లు ప్రజలుగుసగుసలాడుతున్నారు.

## ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్‌తో పాటు ఆరు వారాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మి క సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమ వారం ఆరు వారాల పెండింగ్ బిల్లులు, సమ్మర్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ప్రతి సంవత్సరం వేసవిని దృష్టిలో ఉంచుకొని మార్చి, ఏప్రిల్, మే నెలలకు ప్రత్యేకంగా సమ్మర్ అలవెన్స్ చెల్లించే వారని ఇప్పుడు కూడా చెల్లించాలని అలాగే ఆరు వారాలకు సంబంధించిన ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ నాయకులు బిక్షపతి పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తంగళ్లపల్లి:** మండల పరిషత్ ఉన్నత పాఠశాల అంకుశపూర్‌లో పదోన్నతి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. పాఠశాలలో సుదీర్ఘ కాలంగా పనిచేసి బదిలీపై వెళ్తున్న శ్రీమతి కోడం లక్ష్మి బాయి కి,ఉపాధ్యాయులు కేతిరెడ్డి వేణుమాధవ్, అనుముల మల్లయ్య, ఒద్యారం మధుసూదన్లకు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసారపు జనార్దన్, మాజీ సర్పంచ్ కోహెడ ఎల్లయ్య, నాంపల్లి, పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి శ్రీధర్, నర్రా నారోత రెడ్డి, ఉపాధ్యాయుడు మడుపు వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

# వైఎస్ లేని లోటు పూడ్చలేనిది

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ పట్టణంలో బ్రిడ్జి ఆవరణలో గల అమరవీరుల స్తూపం దగ్గర సోమవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జననేత, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో తోడ్పాటునందించిన మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. వారు పిసిసి అధ్యక్షునిగా మొట్ట మొదటి సారిగా పార్లమెంట్ సభ్యునిగా ఎన్నిక నుండి వారితో చనువు పెంచుకొని మన ప్రాంతానికి ముఖ్యమంత్రి హోదాలో వారు వచ్చినప్పుడు నా ప్రియ శిష్యుడు ఆది శ్రీనివాస్ అని సంబోధించడం మర్చిపోలేని రోజు అన్నారు. వారు లేని లోటు వ్యక్తిగతంగా నాకు పూడ్చలేనిది, రాజకీయంగా ఉన్నత స్థానానికి తీసుకెళ్లినప్పుడు మర్చిపోలేనిది అన్నారు. ఎలాంటి రాజకీయ అండదండలు లేని నాలాంటి వారికి ఎందరికో ముందుకు పోవడానికి వెన్ను తట్టి ప్రోత్సహించిన మహనీయుడు వైస్సార్ అని అన్నారు. ఈ ప్రాంతంలో విద్య పరంగా నాలుగు జూనియర్ కాలేజీలు మంజూరు చేయడం జరిగిందని అగ్రహం కాలేజ్ లో కార్పస్ ఫండ్ కట్టకుండానే సైన్స్ వింగుకు 10 లక్షల మంజూరు ఇచ్చారని చెప్పారు. రైతాంగానికి సాగునీటి కోసం మన ప్రాంతానికి శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం 1737 కోట్ల నిధులు మంజూరు చేసారన్నారు. దీని ద్వారా వారు మరణించడానికి మునుపే 2009 కి ముందే ఫాజుల్ నగర్, చందుర్తి, రుద్రంగి నాగారం చెరువు ప్రాజెక్ట్ పూర్తి చేసుకున్నాం అని గుర్తు చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొన్ని ప్రాజెక్టులు ఆగిపోతే మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును వాటిని తిరిగి ప్రారంభించారు.. దీని ద్వారా మన ప్రాంతానికి బోయినపల్లి మండలం కలుపుకొని సుమారు 95 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ పథకం ద్వారా, ఆరోగ్యశ్రీ రైతు రుణమాఫీ వంటి ఎన్నో మహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మన ప్రాంతానికి ఎంతో సేవ చేసిన ఆ మహనీయుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరంమని వారి నాయకత్వంలో నేను ఎమ్మెల్యేగా అయి మన ప్రాంతానికి సేవ చేయాలనుకున్నానని తెలిపారు. ఇప్పుడు ఎమ్మెల్యేగా అయిన సందర్భంలో వారు లేరు అయిన వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. వారి ఆలోచన విధానాన్ని తీసుకెళుతున్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించే సహకారంతో మన ప్రాంతానికి రావలసిన నిధుల్ని తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, చిగురుమామిడి:** పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు రాష్ట్రాల ప్రజలకు చేసిన సేవలు మరువలేమని, రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని లంబాడిపల్లె కాంగ్రెస్ నాయకులు, వారి అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో సోమవారం మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కాటం సంజీవరెడ్డి, కాటం సంపత్ రెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వంగాల రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు పింగళిసంపత్ రెడ్డి, చందబోయిన రాజు యాదవ్, బండారుపల్లి రాజు, అనుమండ్ల కనకారెడ్డి, చందబోయిన పరశురాములు, లక్ష్మయ్య, కయ్యం మహేందర్, హనుమండ్ల కనకారెడ్డి, జంగా రమణారెడ్డి, హనుమండ్ల రాజిరెడ్డి, పందిళ్ళ రాజిరెడ్డి, కోతి కనకయ్య, పచ్చిమట్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా వైయస్ జన్మదిన వేడుకలు.**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత ప్రజా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, నల్ల చంద్రారెడ్డి, కవ్వంపల్లి రాజయ్య, బుర్ర శ్రీకాంత్ గౌడ్, కూన కొమురయ్య, ముడికే అజయ్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.